


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అన్నమయ్య

శుక్రవారం | 25 ఏప్రిల్ 2025

పేజీలు 8


### క్రమశిక్షణతోనే విద్యార్థులకు

## ఉజ్వల భవిష్యత్తు



**రాజంపేట,మేజర్ న్యూస్:** విద్యతో పాటు విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని రాజు హైస్కూల్ సీఈవో జి.రఘురామరాజు, ప్రిన్సిపల్ వి.మోహన్ రెడ్డి లు అభిప్రాయపడ్డారు. స్థానిక రాజు హైస్కూల్లో గురువారం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు విచ్చేశారు.వారికి ముందుగా స్కూల్ తరఫున బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో అటు తల్లిదండ్రులు ఇటు అధ్యాపక బృందం బాధ్యత గణనీయమని అన్నారు.. విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు చేసే ప్రయత్నంలో విద్యార్థులు తల్లిదండ్రులు భాగస్వామ్యం అయితే వారికి ఎదురు ఉండదన్నారు.. ప్రతి విద్యార్థి క్లాసులో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను అత్యంత శ్రద్ధతో అలకించడమే వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రథమ సోపానమన్నారు.. బోధనను ఆవలింపు చేసుకుని వాటిని పరీక్షల సమయంలో పొందుపరచడం ద్వితీయ సోపానం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ముంచి నడవడిక అవసరం అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు ప్రతి తల్లిదండ్రి కృషిచేయాలి అన్నారు.తమ పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడానికి విద్యార్థులు తల్లిదండ్రులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనందించడంలో రాజు హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**-చమర్తిని కలిసిన 8వ వార్డు ప్రజలు,,,**

**-పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చిన ప్రజలు,,,**

**-ప్రతి సమస్య పరిష్కారానికి హామీ,,,**



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ద్వారా రాజంపేటలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.గురువారం రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎనిమిదో వార్డుకు సంబంధించిన పీరు, 9వ వార్డుకు సంబంధించిన అంజిబాబు ఆచారికి, సంబంధించిన మహిళలు,ప్రజలు

మిగతా 2లో

# గంగమ్మ తల్లి సేవలో చమర్తి

**-రాజంపేట ప్రజలకు గంగమ్మ తల్లి చల్లగా చూడాలి,,**

**-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణ పరిధిలో మన్నూరులో గంగమ్మ తల్లి సేవలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొని, దర్శించుకున్నారు.గురువారం రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ మన్నూరు నారదాసు మధు మరియు తెలుగు తమ్ముళ్ల ఆహ్వానం మేరకు మన్నూరు గంగమ్మ తల్లిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ

మిగతా 2లో

## ఈ భవనం పూర్తి కావడానికి మరెన్ని రోజులో...

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం మధ్య భాగాన మండల విద్యాశాఖ కార్యాలయం అనుబంధంగా ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అక్కడ భవన నిర్మాణానికి అంకురార్పణ జరగడం శుభపరిణామమే అయినప్పటికీ దాదాపు దశాబ్దం పూర్వం ఇక్కడ భవన నిర్మాణానికి పూనుకొని స్లాబ్ వరకు తీసుకురావడం సంతోషం అయినప్పటికీ ప్రస్తుతం ఆ భవనం పూర్తికాక అసంపూర్ణంగా ఉండడంతో ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అసౌకర్యంగా ఉందని వారు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే మండల స్థాయి ఉన్నతాధికారులు మండల అభివృద్ధి కార్యాలయానికి ఎదురుగా అలా దర్శనమిస్తూ అసంపూర్ణంగా ఉన్న ఆ భవనం పైన ఎవరు కూడా దృష్టి పెట్టకపోవడం బాధాకరం

మిగతా 2లో




## నీటి తొట్టిలోపడి బాలుడి మృతి



**పీలేరు మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు బాలుడు నీటి తొట్టిలో పడి మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణం కోటపల్లిలో చోటుచేసుకుంది. వివరాలు పీలేరు పట్టణం కోటపల్లి నివాసుడైన మోసిన్ (చోటు) మేస్త్రి తన అత్తగారి ఇల్లయిన గుర్రంకొండ కుమ్మరిపల్లి నందు తాపీ మేస్త్రి పని కొరకు భార్యాబిడ్డలతో సహా వెళ్లి గత రెండు రోజులుగా అక్కడే పని చేసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో మేస్త్రి చోటు కొడుకు అయాన్(3) సంవత్సరాలు బాలుడు ఆడుకుంటూ బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమీపంలో నీటి తొట్టిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సంఘటన కుటుంబ సభ్యులు చూసి నీటి తొట్టిలో నుండి వెలికి తీసే సమయానికి బాలుడు మృతి చెందినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు చేసేదేమీ లేక పోరున విల పించుకుంటూ మృతదేహాన్ని తన స్వగ్రామమైన పీలేరు పట్టణం కోటపల్లికి బుధవారం

మిగతా 2లో

### శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి

# ప్రత్యేక చర్యలు

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

2లో



## ఈ భవనం పూర్తి కావడానికి మరెన్ని రోజులో...

**(మొదటి పేజీ తరువాయి)**అభివృద్ధి పట్ల అధికారులకు ఏమాత్రం శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు ప్రజల కోసం అహర్నిశల కష్టపడుతూ సేవా దృక్పథం కలిగిన మండల నాయకులే ప్రస్తుతం కొదవలేదు అలాగే అధికారంలోకి రాకమునుపే ప్రస్తుతం అధికార పార్టీకి ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి ఎన్నో దానధర్మాలు సేవ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నాడువచ్చిన తర్వాత కూడా చేస్తూ ఉన్నారు ఇప్పుడైనాఉపాధ్యాయులకు అసౌకర్యంగా ఉన్న ఈ భవనం పైన వారు దృష్టి పెట్టి ఈ భవనానికి సరైన నిధులు కేటాయించే విధంగా ప్రయత్నం చేసి పూర్తిచేయాలని ఉపాధ్యాయులు కోరుచున్నారు.

## నీటి తొట్టిలోపడి బాలుడి మృతి

**(మొదటి పేజీ తరువాయి)**రాత్రి తీసుకొచ్చారు విషయం తెలుసుకున్న బంధుమిత్రులు స్నేహితులు మేస్త్రి చోటు ఇంటికి చేరి పరామర్శించి బాలుడు మృతదేహాన్ని చూసి అయ్యోమని అంటున్నారు. అల్లారం ముద్దుగా సాకుకునే మూడు సంవత్సరాల కుమారుడు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదన వర్ణాతీతంగా ఉంది ఇది చూపర్లను కలిసి వేస్తోంది.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)** పెద్ద ఎత్తున హాజరై పలు సమస్యలను ఆయన ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావలసిన సమస్యల పరిష్కారానికి అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలు పరిష్కారం చూపుతామని, అలాగే ప్రజలకు కావాల్సిన రేషన్ కార్డులు, విద్యుత్, రోడ్లు, త్రాగు నీరు ,భద్రత విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఆయన తెలియజేశారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి పట్టాతోపాటు, ఇల్లు కట్టించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8,9వార్డుకు సంబంధించిన ప్రజలు మహిళలు మరియు తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## మర్యాదపూర్వకంగా మాజీ ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా యూత్ అధ్యక్షులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా యువజన అధ్యక్షులు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి తాడేపల్లి లోని మర్యాదపూర్వకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలుసుకొని కొన్ని రాజకీయ సమీక్షలను చర్చించినట్లు తెలిసింది. ఇటీవల రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు రాజకీయ విషయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది పార్టీ పరిస్థితులను , కార్యకర్తల మనోభావాలను పలు చర్చ నియంత్రముగా మాట్లాడినట్టు తెలిసింది .నియోజకవర్గంలో పార్టీస్థితిగతులపై సమగ్రంగా మాజీ ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిసింది.

## ఘనంగా 73 వ పంచాయతీరాజ్ దినోత్సవం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయము నందు గురువారం ఘనంగా 73వ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమాన్ని రాజంపేట పంచాయతీ రాజ్ ఈ ఈ రామచంద్రనాయక్, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎంపీడీవో సిహెచ్ నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 73వ సవరణ ఆంధ్రప్రదేశ్ లో 1993 ఏప్రిల్ 24వ తేదీన అమలు అయిందని ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని వారు పేర్కొన్నారు. అత్యంత కీలకమైన రాజ్యాంగ వ్యవస్థలో మహాత్మా గాంధీ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఉద్యోగస్తులు నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ బాల నరసింహులు, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, సుబ్బయ్య, ఆర్ వి రమణ, వర్క్ ఇన్స్పెక్టర్ మస్తాన్, తోపాటు మండలానికి చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొనిన, అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.



# రైతులకు మెరుగైన సేవలందిస్తాం

**- మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి..**



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మార్కెట్ యార్డ్ లో గురువారం మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి మండి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించి రైతులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని రానున్న సీజన్లో మార్కెట్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో సిమెంటు రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మార్కెట్లో రైతులకు నీటి సమస్య కల్పిస్తామన్నారు. మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. రైతులకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదన్నారు.. అంతేకాకుండా రైతులు అరబెట్టుకునేందుకు ప్లాట్ ఫాం ఏర్పాటుకు తీసుకుంటామన్నారు. అన్ని విధాల మార్కెట్ అభివృద్ధికి కృషి చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. ఈ సమావేశంలో మండి యాజమానులు గోవిందునాయుడు, బాబునాయుడు, సుధాకర్, సైదుల్లా, రామకృష్ణ(ఆర్కే), ముబీన్, లక్ష్మిరెడ్డి, అ్రప్, సూపర్వైజర్ బాలాజీ, సిబ్బంది సునీల్, రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి సేవలో చమర్తి



**(మొదటి పేజీ తరువాయి)** ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను ప్రజలు జరుపుకుంటారనీ, గంగమ్మ తల్లి ఆశీస్సులు రాజంపేట ప్రజలపై పుష్కలంగా ఉండాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని ,కావున ఈ ప్రాంత ప్రజలకు గంగమ్మ తల్లి కృప ఆశీస్సులు ఆ ప్రాంత ప్రజలపై ఉండాలని చమర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్. వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తెలుగు యువత నాయకులు పాండురాజు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**రామాపురం మేజర్ న్యూస్:** రామాపురం మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, శుద్ధమల గ్రామం, ఓబుల్ రెడ్డిగారిపల్లెలో 20 లక్షల రూపాయలతో త్రాగునీటి బోరు, పైప్ లైన్ నిర్మాణ పనులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో రామాపురం మండలంలో ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి మంత్రివర్యులు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నేడు ఓబుల్ రెడ్డిగారిపల్లె గ్రామానికి బోర్ తో పాటు 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ తో నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్య పరిష్కరించాలని మంత్రివర్యులు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 230 బోర్లు వేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మరిన్ని బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నీటి సౌలభ్యం లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

**బిందెలతో మహిళలకు నీళ్లు పట్టించిన మంత్రి**

ఓబుల్ రెడ్డి గారిపల్లెలో స్కీమ్ బోర్ ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీపంలోని కుళాయి వద్ద కొల్లాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు ఓబుల్ రెడ్డి గారి పల్లె ప్రజలు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

# ఆకర్షిస్తున్న ప్రజల్లో ప్రభుత్వ పాఠశాల ప్రచార రథం

రాజంపేట మేజర్ న్యూస్బీ రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి 10వ తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించడంతో కొత్త తరహా ప్రచారానికి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార పర్వం అందరిని ఆకర్షిస్తోంది. ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని విద్యార్థులు వివరాలతో కూడిన ఫ్లెక్సీ ని,మైక్ ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ రథంపై పాఠశాల పరిధిలో వచ్చే అన్ని గ్రామాలల్లో విస్తృతంగా తిరుగుతూ ప్రైవేటు పాఠశాలల కంటే తమ పాఠశాలలో దీటైన విద్యాబోధన వసతులు ఉన్నాయంటూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల మాదిరిగా లక్షలాది రూపాయలకు ఖర్చు చేయకుండా ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యం సాధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల చే ఉత్తమ విద్యా బోధన,డొక్కా సీతమ్మ ఉచిత మధ్యాహ్నం భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుబుక్కులు, ఉచిత స్కూల్ యూనిఫారం, ఉచితంగా కాలి బూట్లు,అమ్మ ఒడి, డిజిటల్ క్లాస్ లు,లైబ్రరీ, ల్యాబ్,క్రీడలు అందించ నున్నట్లు వారు ప్రజలకు విస్తృతమైనటువంటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతీ మాట్లాడుతూ మండల స్థాయిలో తమ విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ఫలితాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాల సాధనే ధ్యేయం గా ఇప్పటినుంచి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా నే ప్రత్యేక ప్రచార రథం ద్వారా గ్రామాలల్లో ప్రభుత్వ పాఠశాల పై ప్రజల్లో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్టు గా వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.



# తీరుమారని ఆధార్ కేంద్రం నిర్వహకుల తీరు

– తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు – అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలోని ఐదవ సచివాలయంలో ఆధార్ సెంటరులో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ పనితీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సామాన్య ప్రజలు ఆధార్ కార్డులో మార్పులు,చేర్పుల కొరకు రోజులు తరబడి వేచి చూస్తున్నారు. వారి గడువు వచ్చే సమయానికి ఆధార్ సెంటర్ ఎత్తివేశామని,ఆధార్ సెంటర్ లేదని చెప్పి రద్దయిందని ప్రజలకు నమ్మబలికించి మరల ఆధార్ సెంటర్ నిర్వహించకుండా అన్ని పరికరాలు సర్దేసి మూలన పెట్టేశారు. మరల చిన్నపిల్లలకు ఆధార్ తీయవలసిందిగా కలెక్టర్ ఆదేశించడంతో పొడిగించిన నాలుగు రోజులు మాత్రమే ఆధార్ సెంటరులో ఆధార్ తీయడం జరిగింది.మరల ఆధార్ సెంటరుని ఎత్తిపెట్టడం జరిగింది. ఏదో ఒక కారణం చెబుతూ ఆధార్ సెంటర్ నడపకుండా అధికారి దోబూచులాడుతోంది. బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహించాలిన పట్టణ ప్రజలకు అనుకూలంగా ఉన్న చోటు నుంచి ఊరికి చివరిలోని 5వ సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహిస్తే పట్టణ ప్రజలకు చాలా దూరంగా ఉంటుంది. అదేవిధంగా నెట్వర్క్ సమస్యలు తలెత్తుతూనే ఉంటాయి,ఈ కారణం చెప్పి ఆధార్ సెంటర్ నిర్వహిం చకుండా విధులు నిర్వహిస్తున్న శ్రీలలిత బీ.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు ఆధార్ సర్ నేమ్ చేంజ్ కొరకు 11 కిలోమీటర్లు దూరంలో ఉన్న పిటిఎంకి వెళ్లవలసి వస్తుందని అక్కడ ఏ ఒక్క సర్టిఫికెట్ అయినా ఒరిజినల్ కాకుండా జిరాక్స్ తీసుకువెళ్తే అధికారులు ఒరిజినల్ తీసుకురమ్మని చెబుతున్నారు.మరల ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు బి.కొత్తకోటకు రావడం మరలా వెళ్లడం ఇలా చాలా ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందించి బి.కొత్తకోట పట్టణంలో 40,000 జనాభా ఉన్న ప్రజల కొరకు అధికారులు ఆలోచించి పట్టణంలో అను కూలంగా ఉన్న నాలుగో సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.ఈ విషయమై సచివాలయ సిబ్బందిని అడుగగా సిబ్బంది కొరత కారణంగా ఆధార్ అప్డేట్ చేయలేకపోతున్నామన్నారు.దీనిపై నగర పంచాయతీ అకౌంట్స్ ఆఫీసర్ రమాదేవిని వివరణ కోరగా ఆధార్ సెంటర్ ప్రభుత్వ నిబంధనలను మేరకు ప్రతిరోజు నిర్వహిం చాలని, నిర్వాహకులు ఏదో ఒక సాకు చెప్పి పనులు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక మీదట ప్రతిరోజు ఆధార్ సెంటర్ నిర్వహణ ఉంటుందని నోటీస్ బోర్డు నందు తెలియ బరచాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వారు ఇలాగే వ్యవహరిస్తే సెంటరును మరొకరికి కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# క్యాన్సర్ భాదితులకు కేశాలు దానం చేసిన చిన్నారి

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్ధిక్ ప్రశంస




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్,సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతోపాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లికు చెందిన రియాజ్ అలీ అండ్ సల్మా దంపతుల కుమార్తె నైనా తస్నీన్ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది.కేశాలు దానం చేసిన నైనా తస్నీనుకు ప్రశంస పత్రంతోపాటు పూల మొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కేశాల దానంలో ఇప్పటికి 71 మంది కేశాలు దానం చేశారని,కేశాలు దానం చేస్తున్న మహిళలు,చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,క్యాన్సర్ భాదితులకు తమ సంస్థ ఉచితంగా విగ్గులు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.కేశాలు దానం చేసిన నైనా తస్నీన్ మాట్లాడుతూ కేశాలు దానం చేయడానికి తమ తల్లిదండ్రులు ఎంతోగానో ప్రోత్సహం అందించారని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని పేర్కొన్నారు.తమ కుమార్తె దాతృత్వం పట్ల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు.అనంతరం రష్మీక మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవ్వడం తనకు చాలా ఆనందంగా ఉందని,మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు భాధ్యత వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు చైతు,రష్మీక,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 19 మంది మిట్స్ విద్యార్థులకు జాతీయస్థాయి స్కాలర్షిప్స్

– అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు ఎం.బి.ఏ మరియు ఎంసీఏ రెండవ సంవత్సరం చదువుతున్న 19 మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కోసం జాతీయ స్కాలర్‌షిప్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ సంవత్సరము ఎం.బి.ఏ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1,50,000 (ఒక లక్ష యాభై వేలు) మరియు ఎం.సీ.ఏ చదువుతున్న 13 మందికి ఒక్కొక్కరికి 3,00,000 (మూడు లక్షల రూపాయలు) ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1,50,000 (ఒక లక్ష యాభై వేలు) అందజేసినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.దీని మొత్తం రూ. 49,50,000లుగా అందజేసినట్లు ఆయన అన్నారు.ఈ స్కాలర్షిప్స్ ప్రతిభావంతులైన విద్యార్థులుఉన్నతవిద్యను అభ్యసించడానికి వారికెరీర్‌లలో రాణించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఈ స్కాలర్షిప్స్ అంద జేసినట్లు ఆయనఅన్నారు.స్కాలర్షిప్‌లుపొందినవిద్యార్థులనుకళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువరాజ్,స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా,మౌలాలి,అధ్యాపకులుసిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# పది ఫలితాల్లో జ్ఞానోదయ హైస్కూల్ విద్యార్థుల విజయదరహాసం

– కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్ రావు,డైరెక్టర్ భవాని ప్రసాద్ హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదవతరగతిఫలితాల్లో జ్ఞానోదయ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కరస్పాండెంట్‌కామకోటిప్రసాద్ రావు,డైరెక్టర్ భవాని ప్రసాద్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకుగాను సమ్రీన్ ఫర్హా – 592,మహల్ ఇయాద్ – 586,సాదిఖ్ హుస్సైన్ – 580,సప్తగిరి – 578, ఆర్. యశ్విని – 571 మార్కులతో సత్తాచాటా రన్నారు. అలాగే 26 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచార న్నారు.ముఖ్యంగా సమ్రీన్ ఫర్హా – 592 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు దక్కిం చుకోవడం తమ పాఠశాలకే గర్వకారణన్నారు.ఇంతటి అమోఘమైన ఫలితాలువెనుకఉపాధ్యాయులకృషి, విద్యార్థులపట్టుదల,సహకారంఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.

# 582 మార్కులతో బి.కొత్తకోట కీర్తిప్రతిష్టలను పెంచిన సీ.ఆర్.సంయుక్త

– ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో బి.కొత్తకోట నగర పంచాయతీ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు సీ.ఆర్.చిన్నికృష్ణ కుమార్తె సీ.ఆర్.సంయుక్త 600 మార్కులకుగాను 582 మార్కులు సాధించిన విషయం విధితమే.గురువారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి బి.కొత్తకోట పర్యటనలో భాగంగా వైసిపి పట్టణ అధ్యక్షుడు సి.ఆర్.చిన్నకృష్ణ ఇంటికి విచ్చేసి సిఆర్ సంయుక్తకు తినిపించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సి.ఆర్ చిన్నికృష్ణ మాట్లాడుతూ నా కూతురు చిన్నతనం నుండి చదువులపై ఎంతో ఆసక్తి అని,మేము ఎంతగానో ప్రోత్సహించడం జరిగిందన్నారు. దీంతో పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితోపాటు మండలంలోని వైసీపి నాయకులు, ప్రముఖులు సంయుక్తకు శుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# 10వ తరగతి విద్యార్థిని అభినందించిన యువనాయకుడు మల్లెం హేమంత్ కుమార్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం జిల్లాపరిషత్ గర్ల్స్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువు తున్నటువంటి చియ్యవరం గీతిక పదవ తరగతిలో 600 మార్కులకు 587 మార్కులు సాధించడంతో విషయం తెలుసుకున్న రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో గీతికకు సన్మానం చేసి అభినందించడం జరిగినది. అదేవిధంగా షీల్డ్ బహుకరించడం జరిగినది. అదేవిధంగా ఇంతటి ఘన విజయానికి తోడ్పాటు అందించిన గీతిక తల్లిదండ్రులను అభినందించడంజరిగినది.ఈ కార్యక్రమంలో అదే పాఠశాలలో సివిక్స్ ఉపాధ్యాయులు క్రిష్ణయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డిప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఆంజనేయులు, వంశీ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచాలి

- క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి - నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్య వంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో మదనపల్లె డిఎస్పీ ఎస్.మహేంద్ర, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

తహశీల్దార్ భీమేశ్వరరావు



**పీలేరు మేజర్‌న్యూస్ :** రేషన్ డీలర్లు నిత్యవసర సరుకులను సకాలంలో తమ షాపులకు తెప్పించుకొని ఎం డి య వాహనం ద్వారా నిర్దేశించిన సమయంలో వారి ఇండ్లకు తీసుకెళ్లి సక్రమంగా పంపిణీ చేయాలని పీలేరు తాసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. గురువారం రెవిన్యూ కార్యాలయ ఆవరణంలో డీలర్ల ఎం డి యు వాహనదారుల ,వీఆర్వోల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చుటకు మే నెల 1 నుండిన చర్యలు తీసుకుందని ఈ కేవైసీ అనుసంధానం చేసుకున్న వారికి బియ్యం పంపిణీ జరుగుతుందని అలా అనుసంధానం చేసుకోలేని వారిని గుర్తించి డీలర్లు వారి సెల్ నెంబర్ల ద్వారా వారి ఇండ్ల వద్దకే వెళ్లి నమోదు చేసుకోవాలని భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని ,ప్రభుత్వం తీసుకున్న చర్యకు డీలర్లు న్యాయం చేసిన వారు అవుతారని ఆయన తెలిపారు. ప్రభుత్వ జాగాలలో ఇండ్ల నిర్మాణాలు చేసుకున్న వారు జీవో 30 ప్రకారం వారికే పటాలు ఇవ్వమని ఆదేశాలుఉన్నందునవీఆర్వోలువారివారి పరిధిలో తిరిగి సమాచారాన్ని అందిస్తున్నారని వారికి మీరు ఇంటి కి పంచాయతీ పన్ను, కరెంటు బిల్లు , రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వీఆర్వోలకు ఇస్తే వాటిని సమగ్రంగా పరిశీలించి విచారించి అర్హులైన వారందరికీ వారి నివాసం ఉన్నచోట పట్టాలు పంపిణీ చేస్తామని దీన్ని కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని డీలర్లు వీఆర్వోలు, వీఆర్ఏలు కలసి వీలైనంతత్వరగాప్రభుత్వానికిసహకరించాలనిభీమేశ్వరరావు తెలిపారు. ఈసమావేశంలో సిఎస్‌డిటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన గ్రామీణ విద్యార్థులు

- అభినందించిన జీఆర్టీ హెచ్ ఎం.ఆర్.తేజ శ్రీకో-ఆర్డినేటర్ జగన్మోహన్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మదనపల్లి పట్టణం,బెంగళూరు రోడ్డు నందు గల జిఆర్టి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిన పనసమాకులపల్లెకి చెందిన విద్యార్థి జె.నంద కిషోర్ నాయుడు 581 మార్కులు సాధించాడు.దీనిపై హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.తేజ శ్రీ,కోఆర్డినేటర్ జగన్మోహన్ లు అభినందించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో కొనసాగుతున్న జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో దాతల సహకారంతో వనరుల లేమి వున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించడంలో విజయవంతమయ్యారు.పదిమంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తే 100 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించారు. అలాగే రామిరెడ్డిగారిపల్లికి చెందిన టి.కీర్తన 555 మార్కులు, ఆర్. లయాదేవి513 మార్కులు సాదించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాణాసంచా కాల్చి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబరాలుచేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ మంది విద్యార్థులతో పేదలకు నాణ్యమైన విద్యా బోధన అందించి వారినిప్రయోజకులు గా మార్చాలన్న ఆశయంలో సఫలం అయ్యామని





సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు ,విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు.కొత్త విద్యా సంవత్సరంలోనూపేదవిద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తల్లిదండ్రులు తమ పాఠశాలకు పంపాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద విడుదలైన చెక్కులను జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు లబ్ధిదారులకు అందించారు.రాజంపేటమండలం టి.అగ్రహారం కు చెందిన కదిరి మారయ్యకు సీఎం సహాయ నిధి కింద1,51,598 రూపాయలు నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించినచెక్కునుఆయన చెక్కును లబ్ధిదారునికి అందించారు. తనకు ఆసరాగా, అండగా నిలిచిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, చెక్కు విడుదలకుకృషిచేసినయల్లటూరు శ్రీనివాస రాజుకి రుణపడి ఉంటానని లబ్ధిదారుడు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాజంపేట మండల జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ,శివశంకర్‌రాజు,కొండేటి రవికుమార్, గాజుల కులాయప్ప, పత్తి నారాయణ, రాష్ట్ర చేనేత నాయకులు రాటాల రామయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నిఖా వేడుకలో పాల్గొన్న ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణం ఫయాజ్ ఫంక్షన్ హాల్లో గురువారం నాడు సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామం యర్రగుంట్ల వాస్తవ్యులు షేక్ మస్తాన్ వలి కుమార్తె నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులకు వివాహ శుభాకాంక్షలు తెలి యజేశారు. అదే విధంగారాయచోటి పట్టణం ఎస్ ఆర్ ఫంక్షన్‌హాల్లో రాయచోటి పట్ట ణం బస్టాండ్ రోడ్‌వాస్తవ్యులుహకీమ్ బుక్ స్టాల్ యజమాని కత్వాల్ షేక్ అబ్దుల్ సలీం కుమార్తె నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబుపాల్గొన్నారు.అనంతరంనూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# జాతీయ సాంకేతిక సదస్సుల్లో అన్నమాచార్య విద్యార్థుల విజయం

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఈఈఈ విభాగానికి చెందిన విద్యార్థినులు బి. కీర్తి మరియు ఏ. హర్ష వీణ, రెండు జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభను చాటుతూ ప్రతిష్టాత్మక విజయం సాధించారు.వీరు మిట్స్, మదనపల్లె వారు నిర్వహించిన "ఏ వన్డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసియం - టేరా 2 కే 25" లో ప్రాజెక్ట్ ఎక్స్పో పేపర్ ప్రెజెంటేషన్ విభాగాల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం కే ఎస్ ఆర్ ఎమ్, కడప నిర్వహించిన కనెక్ట్ 2 కె 25" లోనూ అదే విభాగాల్లో మొదటి బహుమతిని సాధించి విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచారు. విద్యార్థుల ఈ ఘన విజయాన్ని వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , ప్రో చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి , రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు , ప్రిన్సిపల్ డా. ఎస్.ఎం.వి.నారాయణ,ఈఈఈ విభాగాధిపతి డా. ఎం. పద్మలలిత హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ విజయం విద్యార్థుల కృషి, నైపుణ్యం, మరియు పట్టుదలకి ప్రతిబింబమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.



## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకలించివేయాలి

– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అగ్రహం – ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకలించి వేయాలని, జమ్ముకాశ్మీరులో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు అమానవీయమని ఏబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వర్ణకారుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. బుధవారం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రముకల కాల్పుల్లో పర్యాటకులు మృతిపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకలను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రం పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్ర వాదులు జరిపిన కాల్పులలో 27 మందికి పైగామృతిచెందడంతనను కలచివేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశాస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద మూకల విషయంలో కఠినంగా వ్యవహరించాలనికోరారు. ఉగ్రవాదం దేశానికిప్రమాదకరమన్నారు. తిరిగిఇలాంటి సంఘటనలోపున రావటం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళి



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** పహాల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 29 మంది అమాయక హిందువులకు అశ్రునివాళ్లు అర్పిస్తూ నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఉగ్రదాడిలో అమాయక ప్రజల ను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గమని మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు వారి కుటుంబాలకుసంతాపంతెలియజేశారు ఉగ్రవాదులపైకఠినచర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ ఉగ్రవాదుల పిరికిపంద చర్యని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులతో పాటు స్వచ్ఛంద సంస్థలు మేధావులు మైనార్టీ నాయకు లు ప్రజలు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో పుట్టపర్తి సాయిబాబా ఆరాధన ఉత్సవాలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,బి కొత్తకోటలోని పుట్టపర్తి సాయిబాబా మందిరంలో స్వామివారి వర్ధంతిని పురస్కరించుకుని ఆరాధన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుట్టపర్తి సాయిబాబా 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక పుట్టపర్తి సాయిబాబా మందిరంలో ఆరాధన ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. పుట్టపర్తిసాయిబాబాదైవసమానులని ఆయనను ఆరాధిస్తూ ఎంతో పుణ్యం లభిస్తుంది అన్నారు. ఈసందర్భంగాపుట్టపర్తి సాయిబాబా సేవా సమితి గౌరవ అధ్యక్షుడుడాక్టర్ వాకా వెంకటరమణారెడ్డి, అధ్యక్షుడు షాజహాన్ ఖాన్ల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం,వస్త్ర దానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు డి.ఆదినారాయణ, ఎం.సుబ్బారెడ్డి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా విశ్వం సీ.బీ.ఎస్.ఈ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

– అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం సీ.బీ.ఎస్.ఈ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థుల ప్రతిభను మరియు విజయాలనుప్రదర్శించారు. ఈకార్యక్రమంలోనృత్యం,సంగీతం, నాటకం, కరాటే,పిరమిడ్‌లు కళా ప్రదర్శనలు వంటి ఎన్నో ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీపాల్ గ్రూవ్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ విరాజ్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు రాణించడానికి ఎంతో కృషి చేయాలని మరియు మంచి పేరెంటింగ్ ద్వారా వారి భవిష్యత్తును రూపొందిం చడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆకర్షణీయమైన ప్రదర్శనలు చేశారు. 2024–25 సంవత్సరానికి వారి విద్యా పనితీరుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు మరియు ధృవపత్రాలపంపిణీ చేయడం జరిగింది. ఈ విన్యాసాలలో రామాయణ కథ ముఖ్య కార్యక్రమంగా వివరించడం జరిగింది. విద్యార్థులు తయారు చేసిన ప్రత్యేకమైన ఉత్పత్తులు కళా ప్రదర్శనను చాటుకున్నాయి. కళాత్మక విద్యను పెంపొం దించే నినాదంతో ఆర్ట్ డిపార్ట్‌మెంట్ అధిపతి బినోద్ మాలిక్ తన బృందానికి నాయకత్వం వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వార్షిక దినోత్సవ వేడుక ముగిసింది. ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించి,విద్యార్థులలో ప్రతిభ సృజనాత్మకతను పెంపొం దించడంలో పాఠశాలనిబద్ధతనుహైలైట్‌చేసింది. ఈకార్యక్రమంలోవిశ్వం విద్యా సంస్థలచైర్మన్‌ప్రభాకర్ రెడ్డి విద్యార్థుల ఉత్సాహవం తమైన ప్రదర్శనల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జే.రోస్లిన్ ప్రియా,పీపుల్‌ట్రీస్కూల్ ప్రిన్సిపాల్ విరాజ్ నాయుడుకి అతని కుటుంబ సభ్యులకువిశ్వంవిద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డివారి కుమార్తె ఎం.నందిని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

– హాజరైన వయోవృద్ధులు,దివ్యాంగుల జిల్లా సహాయ సంచాలకులు ఆర్.వి.కృష్ణ కిషోర్




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు కెరియర్ గార్డెన్ సెల్ ఆధ్వర్యంలో నషాముక్తి భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.వి.కృష్ణ కిషోర్,అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య జిల్లా,ఎం.ఉదయ మోహన్ రెడ్డి సెక్రటరీ వెలుగు స్కూల్ మదనపల్లి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కిషోర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలు వ్యక్తిగత జీవితంలోనే కాదు,కుటుంబాన్ని సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తాయని, విద్యార్థులు దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఉదయ మోహన్ రెడ్డి తన ప్రసంగంలో యువతపై మత్తు పదార్థాల ప్రభావాన్ని వివరించారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే అలవాటు నుండి బయటపడడం చాలా కష్టమని అలాగే భవిష్యత్తు గురించి బాధ్యతగా ఆలోచించాలని వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల లక్ష్యాన్ని దూరం చేస్తాయని చెప్పారు. ఈరోజు మీరు తీసుకునే నిర్ణయాలు రేపటి విజయానికి బాటలు వేస్తాయని హితవు పలికారు. ఈకార్యక్రమంలోప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు,ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,కెరియర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ కె.ఈశ్వర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




**కలికిరి మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కలికిరి గ్రామ పంచాయతీ నందు గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాల యంలో పంచా యతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సర్పం చ్ ఎల్లయ్య అధ్యక్షులు గా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాల నివేదిక, చేపట్టబోవు పనుల ప్రణాళిక గురించి అధికారులు చర్చించారు. ఈ గ్రామ సభకు, ఎంపీడీఓ పి భాను మూర్తి రావు, ఈఓపిఆర్ ,ఆర్‌డిఎం మహమ్మద్ రియజుద్దిన్,ఏఒజే సురేంద్ర బాబు ఎంపీటీసీలు వార్డు సభ్యులు, ఈఓ జి అశోక్, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పంటల సాగుకి భూసార పరీక్ష కీలకం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం,వంటి తాటిపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు చిన్న వెంకట సుబ్బారెడ్డి రైతు పొలంలో మట్టి నమూనాలను సేకరించడం జరిగింది. భూసార పరీక్ష చేయడం ద్వారా నేలలో ఉన్న సారాన్ని తెలుసుకోవడం జరుగుతుంది అనవసరమైన ఎరువుల వాడకం తగ్గించవచ్చు తద్వారా సాగు ఖర్చు కూడా తగ్గుతుంది. భూసార పరీక్ష ద్వారా చౌడు గుణాలను మరియు సమస్యత్మక నేలలను గుర్తించవచ్చు అనిశ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం,తిరుపతివిద్యార్థులు క్లుప్తంగా రైతులకు వివరించడం జరిగినది. మట్టి నమూనా సేకరించే విధానంపొలంలో “వి” ఆకారంలో పారతో 30 సెంటీమీటర్లు త్రవ్వి పై పొరనుండి క్రింది వరకుఒకప్రక్కగామట్టినిసేకరించాలి. ఎకరానికి 4–5 చోట్ల సేకరించిన మట్టిని పట్టా పై నాలుగు భాగాలుగా చేసి ఎదుటి భాగాలను తీసుకొని మిగిలిన భాగాలను తీసివేయాలి ఈ విధంగా అరకేజీ మట్టి వచ్చేవరకు చేయాలి. అలా చివరగా వచ్చిన మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో అందజేయాలి. గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రేమ్ మాట్లాడుతూప్రస్తుతంభూసారపరీక్షకార్యక్రమంప్రభుత్వ చేపడుతున్నదని రైతులందరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని రైతులను కోరడమైనది. గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలోవ్యవసాయ కళాశాల విద్యార్థులు అయిన ప్రవీణ్,పౌలు, అశోక్,అరుణ్, వివేక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# సూపర్ సిక్స్ పథకాల అమలులో చేతులెత్తేసిన కూటమి సర్కార్



– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి విమర్శలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి సర్కార్ చేతులెత్తేసిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆరోపించారు.గురువారం బి.కొత్తకోట పట్టణంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఇందులో భాగంగా పట్టణంలోని పలువురు నాయకులు, కార్యకర్తలను కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని,2029లో జరగబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.వైసిపి నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని,2029లో వైఎస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.పట్టణం లోని కంచి కోదండ,మాజీ పట్టణ అధ్యక్షుడు కనకంటి రాజన్న,జాఫర్ బాషా నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్,హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, గుడిపల్లి సర్పంచ్ రఘు, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాలిక్,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఓ ఇంతియాజ్, నియోజవర్గం విద్యార్థి విభాగంఅధ్యక్షుడుఅభిలాష్ రెడ్డి, మాజీ ఒకటో సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ భాషా,ఎస్ఎస్ ఫయాజ్, రాయల్ సలీం, సోషల్‌మీడియామండలకన్వీనర్‌పవన్,తుమ్మగింజల జనార్ధన్,ముజీర్, సాయిబీసీకాలనీబాబాజాన్,బోయవీధిమంజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సీ ఫలితాలలో చరిత్ర తిరగరాసిన శ్రీ చైతన్య టెక్నో విద్యార్థిని

– 597 మార్కులతో ఆర్.సంసితా రెడ్డికి రాష్ట్రస్థాయి గుర్తింపు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని ఆర్.సంసితా రెడ్డిపదోతరగతిఫలితాల్లో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి చరిత్ర తిరగరాసింది.మదనపల్లి పట్టణంలో అత్యధిక మార్కులసాధించిసంసితారెడ్డిటౌన్ టాపరుగా నిలవడమేకాకుండా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది.బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాలలో ఈ విద్యార్థిని అత్యధిక మార్కులుసాధించడం పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు, అధ్యా పకులు, తల్లిదండ్రులు, స హచర విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.విద్యార్థిని తండ్రి ప్రతాప్ రెడ్డి అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు.సందర్భంగా విద్యార్థిని తండ్రి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నా కుమార్తెకు చిన్నప్పటినుండి చదువు పట్ల ఎంతో ఆసక్తి ఉండేదన్నారు.మా ప్రోత్సాహం తో కష్టపడి చదివి పదవ తరగతి ఫలితాల్లో 597 సాధించడం మాకు గర్వకారణ మ న్నారు.నా కూతురు విజయానికి కారణమైన పాఠశాల యాజమాన్యానికి,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగాఇదే పాఠశాలలో విద్యార్థిని కే.బ్రిందా 596మార్కులు,సాయిమోక్షజ్ఞ595 మార్కులు, ఎన్.శరణ్య595మార్కులుసాధించారని, వారికిసైతంతనశుభాకాంక్షలు తెలియజేశారు.

# పలు శుభకార్యాలకు హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





– ఘనస్వాగతం పలికిన నాయకులు,కార్యకర్తలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : నియోజకవర్గంలో గురువారం జరిగిన పలు శుభకార్యాలకు వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు.ఇందులో భాగంగా రామసముద్రం మండలం, చెంబకూరుకు చెందిన గయాజ్ కుమారుడు ఎండీ అర్షద్ వివాహ వేడుకలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.జీనత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహానికి నిస్సార్ అహమ్మద్ తోపాటు హుస్సేని,నూరుల్లా, యూనస్, మహేశ్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు,చరణ్, యాసిన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా వలసపల్లి మహేశ్వర్ రెడ్డి కుమార్తె వైధవి రెడ్డి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని దీవించి ఆశీస్సులు అందించారు.అలాగే మదనపల్లె మండలం, వలసపల్లె జ్యూస్ ఫ్యాక్టరీ సమీపంలో వైభవి ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ దగ్గర మహేశ్వర్ రెడ్డి కుమార్తె వైధవి రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి నిస్సార్ అహమ్మదుకు ఆత్మీయ స్వాగతం పలికారు.పూలబోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ చిన్నారిని దీవించి ఆశీస్సులు అందించారు.ఎంపీటీసీ రెడ్డిరాణి నూతన గృహప్రవేశ కార్యక్రమం కొత్తవారిపల్లెలో ఘనంగా జరిగింది.ఈ గృహప్రవేశ కార్యక్రమానికి హజరైన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.నిస్సార్ అహమ్మదుతోపాటు రామయ్య,ఉప సర్పంచ్ మల్లికార్జున,శ్రీరాములు,రఘు, మహేష్,ఈశ్వర్ నాయక్, చరణ్, ఖిజ్రీ,యాసిన్,వైఎస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు.

# ఉగ్రదాడిలో ప్రజలు మృతి చెందడం అత్యంత బాధాకరం



– మదనపల్లి పట్టణంలో కొవ్వొత్తులతో ఘననివాళి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులు మృతి చెందిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని తెలియచేస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం రాత్రి మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లెలో టమోటో మార్కెట్ యార్డు వద్ద మార్కెట్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన మదనపల్లి జనసేన పార్టీ రాయలసీమ జిల్లాల కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ కార్యక్రమం చేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్తు భారతదేశం ప్రజలు కులాలకు,మతాలకు అతీతంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.భారతీ–యాలందరూ మోడి,సీఎం చంద్రబాబు,డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ మనసైనికులందరికీ ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలన్నారు.ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,కంచర్ల చింటు,జిల్లా జాయింట్ సెక్రటరీ సనావుల్లా,మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు,రాజారెడ్డి,టౌన్ ఉపాధ్యక్షులు పురం నగేష్,టౌన్ సెక్రటరీ కోళ్ల నాగవేణి,టౌన్ సెక్రటరీ పద్మావతి,షేక్ ఫజీల్,టౌన్ జనరల్ సెక్రటరీ వరికోళ్ల నాగరాజు,గంగులప్ప,తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం బాధితులకు కోర్టులో సంతాపం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాశ్మీర్లోనిపహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులందరికీ రాయచోటి ఐదవ ఆదరణ జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి నేతృత్వంలో న్యాయవాదులు సంతాపం తెలిపారు. గురువారం ఉదయం కోర్టు విధులను ప్రారంభించే ముందు న్యాయమూర్తి కోర్టు హాల్లోనికి రాగానే పహల్గాం లో ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల పాటు మౌనవహించి సంతాపాన్ని ప్రకటించాలని ఆయన న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తితో పాటు న్యా యవాదులందరూ కూడా రెండు నిమిషాలు మౌనం వహించి దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులైన 27 మందికి సంతాపాన్ని, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులందరికీ కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తేజస్విని ఆయా కోర్టు హాల్స్ నందు న్యాయవాదులతోకలిసిప్రహల్గాంబాధితులకు సంతాపాన్నిప్రకటించారు.రాయచోటిబార్ అసోసియేషన్అధ్యక్షులు ఎన్.ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిరెడ్డి భాష ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా సీతారాముల కళ్యాణం



**వీరబల్లి,మేజర్‌న్యూస్**: వీరబల్లి మండలంలో మట్లి గ్రామపంచాయతీలో మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గత వారం రోజుల నుండి మహాభారత యజ్ఞం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగాఉదయంనుండిస్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని చేపట్టారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి మండల నలుమూల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి విశేషంగా ప్రజలుతరలివచ్చారు.అంతేగాక మహాభారత యజ్ఞంలో భాగంగా హరికథ భాగవతారని సీతామాలక్ష్మిచే పాండవ వనవాసం హరికథ చెప్పడం జరిగింది. రాత్రిపూట కళాకారుల చేత గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించడం జరిగింది. ఈ విధంగా ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ కార్యనిర్వాహకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# పదిలో కస్తూరిబా బాలికల జోరు









**ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్** : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఓబులవారిపల్లి (చిన్న ఓరం పాడు) 2024- 2025 సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో 91 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు... మొదటి స్థానంలో పొన్న వైష్ణవి 553 మార్కులు,ద్వితీయ స్థానంలో సి. అనూష 543 మార్కులు,తృతీయ స్థానంలో 534 మార్కులు,జి.విష్ణువర్ధని పి లక్ష్మీ ప్రసన్న లు నిలిచారు.అలాగే 500 మార్కులకు పైగా విజయం సాధించిన విద్యార్థులు టీ. భావన శ్రీ(530),డిఆశ(526),డిమమత శ్రీ (503), బి హర్షశ్రీ (510) ఈ సందర్భంగా మంచి ఉత్తీర్ణతసాధించినవిద్యార్థులను చర వాణిద్వారా మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి, ఉపాధ్యాయునిలువారిని అభినందించారు.

# అర్హులైన సోలార్ బాధితులు అందరికీ న్యాయం చేస్తాం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**గాలివీడు, మేజర్‌న్యూస్ :** తూముకుంట పంచాయతీలు ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ వల్ల భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గుండ్ల చెరువు పంచాయతీలోని పసుపుల వాండ్ల పల్లెలో పర్యటించారు. ఆ గ్రామానికి చెందిన వీరరాఘవులు, నాగేశ్వరావు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తూముకుంటకు చెందిన కొంతమంది సోలార్ బాధిత రైతులు వారి సమస్యలను మంత్రికి విన్నవించారు. తూము కుంటకు సమీపంలోని నెంబర్ పూలకుంట మండలంలో పాత బట్టలకు, డీకేటీలతోపాటు అనుభవం గల భూముల్లో కోల్పోయిన రైతులకు కూడా నష్ట పరిహారం చెల్లించారని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తూముకుంట పంచాయతీలో పాత పట్టాకు డీకేటీ భూములకు మాత్రమే నష్టపరిహారం అందజేశారని అనుభవం గల భూములకు నష్టపరిహారం అందజేయలేదని వారు పేర్కొన్నారు. కావున అనుభవంలో ఉన్న భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ వల్ల నష్టపోయిన బాధిత రైతులందరికీ న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరింప



చేస్తానని తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలను సావధానంగావిన్నమంత్రిఅక్కడికక్కడే కొంతమంది అధికారులతో మాట్లాడి పరిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ సర్పంచులు శ్రీనివాస్ రాజు, మహమ్మద్ రియాజ్, భద్రప నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కేడమ్ లక్ష్మయ్య, టిడిపి నాయకులు ఉదయ్ కుమార్,నాగేశ్వర,అంజి, ప్రభాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, కదిరి రెడ్డి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన ప్రకారం ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ములకలచెరువు మండలం సోంపల్లి -2 చెందిన బాలుడు బత్తుల మనోజ్ కి రూ.13000 మరియు బి.కొత్తకోట మండలం భేరంగి కి చెందిన ఎస్ అక్షయ అనారోగ్యంతో మృతిచెందగా రూ.76,667 మరియు ములకలచెరువు మండలం వేపూరికోటకు చెందిన మనకుమటుకు వేమనారాయణ రూ.47541 మరియు ములకలచెరువు మండలం సోంపల్లి -2 కి చెందిన దాశెట్టి వెంకటరమణ రూ.68,987 మరియు బి.కొత్తకోట బయ్యప్పగారిపల్లి చెందిన ఉలవల రంగారెడ్డి రూ.88,761లి సహాయ నిధి చెక్కులు బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో రెండో ర్యాంకుతో మెరిసిన ఎం.రోహిణి

– విద్యార్థినిపై ఉపాధ్యాయులు,విద్యార్థుల ప్రశంసల జల్లు

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం విశ్వమైత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విద్యార్థిని ఎం.రోహిణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటింది. ఈ నేపథ్యంలో స్కూల్ యాజమాన్యం ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యస్.ఇంద్రనాథ్ మాట్లాడుతూ "రోహిణి సాధించిన ఈ విజయంతో తమ పాఠశాల పేరుని మరింత వెలుగులోకి తెచ్చిందని,ఆమె కృషి,పట్టుదల ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ రోహిణి ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుకోవడం,టీచర్ల మార్గదర్శకాన్ని పాటించడం వల్లే ఈ స్థాయిలో ర్యాంకు సాధించగలిగిందని,ఆమె భవిష్యత్తు మరింత బంగారు బాటలో సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని తోటి విద్యార్థులు సైతం కొత్త ఉత్సాహంతో చదువులో రాణించేందుకు ప్రేరణ పొందుతారన్నారు. రోహిణి తల్లిదండ్రులు నరసింహులు, నాగరత్నమ్మ మాట్లాడుతూ మా కుమార్తె చిన్నప్పటి నుంచే ఎంతో జాగ్రత్తగా,క్రమశిక్షణతో చదువుతోందని, ఆమె అభ్యున్నతి కోసం తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ రోజు ఆమె 575 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ



ర్యాంకు సాధించడంతో తామెంతో గర్వపడుతున్నామన్నారు. తన విజయంలో తమ కంటే ఎక్కువ వాటా టీచర్లదేనన్నారు. వారు నడిచే దారిని చూపకపోతే ఈ విజయం సాధ్యం కాదేమోనని, ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే తన భవిష్యత్తు బాగుండాలని,ఇంకా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని భావోద్వేగంగా తెలిపారు.

# వీఆర్వో దాడిపై డిఎస్పీ విచారణ



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** పందికుంట వీఆర్వో జయన్నపై జరిగిన దాడి ఘటనలో రాయచోటి డీఎస్పీ ఎస్.మహేంద్ర విచారణ చేపట్టారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన తాహసీల్దార్ భాగ్యలత, సిబ్బందితో సమావేశమై దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత వీఆర్వోతో కలసి దాడి జరిగిన ప్రదేశంలో దాడి ఎలా జరిగిందన్న విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారు. ఈదాడి ఘటనలో సాక్షులుగా ఉన్న సిబ్బందిని వేరువేరుగా ఒక్కొక్కరిని విచారించి సమాచారం తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఈకేసులో నిందితులుగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ హేమసుందర్ రెడ్డి ఆయన తండ్రి రామచంద్రా రెడ్డిపై ఇదివరకే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈకార్యక్రమంలో ఎస్సై పి.రామకృష్ణ, ఆర్.ఐ బాలజీ,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి పట్టణ కీర్తిప్రతిష్టలు పెంచిన విద్యాకుసుమాలు

– అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు – అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షలో అద్భుత ఫలితాలు సాధించి మదనపల్లి కీర్తిప్రతిష్టలు పెంచిన విద్యార్థులందరికీ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాల నేపథ్యంలో తన కుమారుడు అర్హాన్ అహమ్మద్ 10వ తరగతి ఫలితాలలో 563 మార్కులు సాధించిన సందర్భంగా గురువారం అభినందిస్తూ సంబరాలు జరుపు కున్నారు. తన కుమారుడితో పాటు పీపల్ ట్రీ పాఠశాల విద్యార్థులు జుహ్రీ 576,భవ్య నాగశ్రీ 500 మార్కులు సాధించిన



సందర్భంగా అర్హాన్ అహమ్మద్,జుహ్రీ,భవ్య నాగశ్రీ వారి స్నేహితులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి నిగార్ సుల్తానా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అయిన 10వ తరగతి ఫలితాలలో అద్వితీయ విజయం సాధించడం వారి కఠోర శ్రమ,పట్టుదలకు నిదర్శన మన్నారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంతటి గొప్ప ఫలితాలు అందించిన విద్యార్థులకు, వసహ కరించిన తల్లిదండ్రులు,కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేవలం విద్యార్థులదే కాదని, వారిని ప్రోత్సహించిన ప్రతి ఒక్కరిదీనని స్పష్టం చేశారు. చదువులో రాణించే విద్యార్థులకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆమె స్పష్టం చేశారు.

# ఉల్లాసంగా ,ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవ మహోత్సవం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అతిథులు మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతలు, తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని నేడు దలవాయి పల్లి పాఠశాల ప్రాథమిక ఆదర్శ పాఠశాలగా మారటములో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు గోపికమ్మ పాటకు విద్యార్థుల నృత్యం అలరించింది.. 4,5వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన కామెడీ స్కిట్ అందరిని నవ్వించింది. గ్రామ ప్రజలంతా పాఠశాల వార్షికోత్సవం లో ఉత్సాహంగా పాల్గొనడముతో గ్రామములో, పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, మల్లిఖార్జున, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**


**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**

# యజ్ఞోపవీతములను అనైతికంగా కత్తిరించిన వారిని కఠినంగా శిక్షించాలి

– అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య పూర్వ అధ్యక్షుడు మునిగోటి శ్రీనివాస శర్మ డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోని బీదర్,షిమోగా తదితర పట్టణాలలో ఇటీవల జరిగిన సెట్ పరీక్ష సెంటర్ల వద్ద ఆ పరీక్షకు హాజరైన బ్రాహ్మణ విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తించి పరమ పవిత్రమైన వేదమాత శ్రీగాయత్రీదేవీ స్వరూపమైన యజ్ఞోపవీతములను అనైతి కంగా కత్తిరించి డస్ట్ బిన్లల్లో వేయడం అత్యంత హేయమైన చర్య అని,దీనిని తీవ్రంగా ఖండిస్తూన్నామని అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య మదనపల్లె పూర్వ అధ్యక్షుడు మునిగోటి శ్రీనివాస శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ నేరం చేసిన వారిని ఖఠినంగా శిక్షించాలని కోరారు.హిందూ సనాతన ధర్మమైన యజ్ఞోపవీత ధారణతో వెళ్ళిన బ్రాహ్మణ విద్యార్థుల పట్ల,అనైతికంగా హిందూ మత వ్యతిరేక ధోరణితో బ్రాహ్మణ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాకుండా చేసే కుట్రలో భాగంగా ఈ చర్య కనిపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం బ్రాహ్మణులే కాక ప్రతి హిందువు తీవ్రంగాఖండించి,ప్రతిఘటించాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం ఈ విషయంపై ప్రతి స్పందించి,న్యాయ విచారణ జరిపించి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి, యజ్ఞోప వీతాలను తీసేస్తున్నారని భయంతో పరీక్షకు హాజరు కాలేకపోయిన విద్యార్థులకు, తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఈ నెల 28వ తేదీ నుండి ఉచిత వేసవి శిక్షణా శిబిరం

– విద్యార్థినీ,విద్యార్థులకు సదావకాశం – గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్ 6,2025 వరకు ప్రధాన శాఖ గ్రంథాలయం నందు ఉచిత వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 నుండి 12 గంటల వరకు తరగ తులు ఉంటాయన్నారు.ముఖ్యంగా స్పోకెన్ ఇంగ్లీష్,మానవతా విలువలు,యోగ, చిత్ర లేఖనం తదితర అంశాలపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేసుకోకుండా తల్లితండ్రు లు తమ పిల్లలను ప్రోత్సాహించి వేసవి శిక్షణ తరగతులకు పంపాలని కోరారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు గ్రంథాలయ కార్యాలయాన్ని మరియు 9441527822 అనే మొబైల్ నెంబరును సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని పట్టణంలోని విద్యార్థినీ,విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సంద`ర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. మండల కేంద్రమైన సిద్ధవటంలో గురు వారం పంచాయతీరాజ్ దినోత్సవ సంద ర్భంగా మండల పరిషత్ సభా భవనంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో పణి రాజకుమారి మాట్లాడుతూ పంచా యతీరాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివ రిస్తూ ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ గర్వకారణమని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చేయుటకు అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీల ను కల్పించారు. అందులో భాగస్వాములైన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచా యతీరాజ్ శాఖ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# పొలం దారి సమస్య పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని రాచపల్లి గ్రామం లో ఎద్దుల మల్లయ్య పొలానికి దారి సమస్య పరిష్కారం చూపని అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎ. రామాంజులు, మండల రెవెన్యూ అధికారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి వినతిపత్రం ఇచ్చారు.గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాచపల్లి గ్రామం సర్వే నంబర్ 19/10 నందు ఎద్దుల మల్లయ్య మరి కొంతమంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండగా రోడ్ కు మొదటి వరుసలో ఉన్న జబ్బార్ భాషకు చెందిన డికేటి భూమి లో గుండా దారి ఉండేదని, ఆ దారి లో నుండే ఇతర రైతులు తమ పొలాలకు వెళ్తుండేవారని తెలిపారు. జబ్బార్ బాషా డీకేటి భూమి ని కొనుగోలు చేసిన పుల్లగూర. రవిశంకర్ చుట్టూ పెన్సింగ్ వేసి రైతులకు దారి లేకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తుంటే , రైతులు అనేక పర్యాయాలు రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని పదే పదే ఆఫీస్ కు తిప్పుకుంటున్నారని తెలిపారు. డీకేటి భూమి కొనడం నేరమని, ఉద్దేశ్యపూర్వకుండా దారి ఇవ్వకుండా పెన్సింగ్ వేసిన రవి కుమార్ పట్ల వి ఆర్ ఓ, సర్వేయర్ లు తూ తూ మంత్రంగ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప రైతులకు దారి సమస్య చూపకుండా రవి శంకర్ పట్ల ఉదా శీనత చూపుతూ రైతులను ఇక్కట్లకు గురి చేస్తున్నారని వారి మీద సమగ్ర విచారణ జరపి చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని లేదా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం శాఖ కార్యదర్శి కె. నాగబసి రెడ్డి,ఈశ్వరయ్యరైతులునాగరాజు మల్లయ్య నారాయణ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చాలి



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చి గ్రామ స్వరాజ్ సాధించేందుకు కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు తదనంతరం సుండుపల్లి మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి నేతలు పలువురు ఎంపీడీఓ మరియు పంచాయితీ కార్యాలయాల సిబ్బంది లతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు, ప్రతీ గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చి, గ్రామ స్వరాజ్ సాధించేందుకు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సదుద్దేశంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత రామ జగదీష్, టీడీపీ నేత శివరాం నాయుడు, జనసేన నాయకుడు రామ శ్రీనివాసులు మహిళా నేత రెడ్డిరాణి, ఈ ఓ పి ఆర్ డి మరియు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు, పంచాయితీ సెక్రటరీలు రామ రాజు మరియు రామ్మోహన్, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, సిబ్బంది మరియు పంచాయితీ కార్యాలయ సిబ్బంది పలువురు జనసేన టీడీపీ బీజేపీ శ్రేణులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి ఆర్టీసీ డ్రైవర్ మృతి





**పీలేరు మేజర్‌న్యూస్ :** దైవ దర్శనానికి వెళ్లి ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన పీలేరు లో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పీలేరు పట్టణం బండ్ల వంకలో నివాసముండే దేవతి భాస్కర్ శెట్టి (డి.బి శెట్టి) (52)) తమ కుటుంబ సభ్యులతో ఒక మినీ వ్యాన్ లో సోమవారం అనగా ఈనెల 21వ తేదీ పీలేరు నుండి బయలుదేరి కోటప్పకొండ, మంగళగిరి, అమరావతి లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుని 22 సాయంత్రానికి అన్నవరం చేరుకుని అక్కడ విశ్రాంతి కొరకు ఒక ప్రైవేటు అద్య భవనం(లాడ్జి) లో దిగారు అక్కడ విశ్రాంతి తీసుకుని అన్నవరం గుడికి వెళ్లి దైవ దర్శనం అనంతరం తిరిగి రూమ్ కి చేరుకొని తిరుగు ప్రయాణంలో రూము ఖాళీ చేసి దిగి వచ్చే క్రమంలో 23వ తేదీ మధ్యాహ్నం సుమారు 2:30 గంటల ప్రాంతంలో లాడ్జి రెండవ అంతస్తు నుండి కాలుజారి పడటంతో తమ కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీ పంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ ప్రథమ చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కొరకు తుని లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు తెలి పారు ఈ మేరకు అన్నవరం పోలీసులు తుని లోని ప్రభుత్వ ఆస్పత్రి కి భాస్కర్ శెట్టి మృతదేహాన్ని తరలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసిన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే భాస్కర్ శెట్టి వృత్తిరీత్యా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జిల్లాలో టిజిఎస్ఆర్‌టిసి ముసిరాబాద్ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు భాస్కర్ కు భార్య ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు ఇరువురికి వివాహాలు చేశాడు భార్య అనిత కుమారి, కుమారుడు, కోడల ను భాస్కర్ పోషిస్తున్నాడు ఇంటి యజమాని చనిపోవడంతో కుటుంబ భారం కష్టమవుతుందని తమ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆదుకోవాలని భార్య అనిత కుమారి, కుటుంబ సభ్యులు బోరుణ వినిపిస్తున్నారు.

# పొలాల రక్షణ కొరకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోండి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** కొంత మంది రైతులు వారి పొలాల వద్ద ఉండే పనివారు హైటెన్షన్ విద్యుత్ వారి పొలాలకు కంచె కొరకు మరి ఇంక ఎదైనా ఇతర విష యాలకు వాడుతున్నారనీ, అందువల్ల మిగి లిన రైతులు ఇతర విద్యుత్ వినియోగ దారులు కరంట్ లేక ఇబ్బంది పడుతు న్నారనీ, రాత్రి సమయంలో లైన్ బాగు పరచటానికి వచ్చే డిపార్టుమెంటు స్టాఫ్ కి విద్యుత ప్రమాదాలు ఇంక ఇతర ప్రమాదాల జరిగే అవకాశము ఉం దనీ,ఇకనుండి పొలాలకు వెళ్ళే రైతులకు మరియు పశు వులకు విద్యుత్ ప్రమాదాలు జరిగే అవ కాశాలుఎక్కువ ఉన్నందున ఇలా అక్రమంగా విద్యుత్‌ను కంచెలాగా వేసే వారికీ ఐపీసీ సెక్షను 304 ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష ఫైన్ వేస్తారనీ, అటువంటి కంచె ఎర్పాటు చేసుకుని డిపార్టుమెంటు వారి తనిఖీలలో ఎవ్వరు పట్టుబడిన వారి మీద కఠిన చర్యలు తీసుకొనబడునని పుల్లంపేట విద్యుత్ శాఖ ఏఈ కుమార్ తెలియజేశారు.

## ఉగ్రవాద దాడి దుశ్చర్యను నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు గాంధీ బొమ్మ వద్ద సాయం కాలం ఆరు గంటల సమయంలో మంగళ వారం రోజు జరిగినటువంటి ఉగ్రవాద దాడి దుశ్చర్యను నిరసన వ్యక్తం చేస్తూ .బిజెపి ఆధ్వర్యంలో ఇతరత్రా హైందవ సంఘాల తరఫున నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కొవ్వొత్తుల నిరసన. నల్ల బ్యాడ్జిలను ధరించి తీవ్ర ఖండన చేసే విధంగా నిరసన చేయడం జరిగింది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరింత పటిష్టమైన చర్యలను చేపట్టి ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేసే వరకు ఏ మాత్రం వెనుకంజా వేయకుండా.. అదేవిధంగా ఇతర దేశాల వాళ్ళ అందరి మద్దతు తీసుకొని కూడా ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర మూకల సంస్థలను కూపటి వేళ్ళ వరకు పెకలించే వరకు వీళ్లు ఏమాత్రం వెనకంజ వేయకూడదని .వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు. గోవర్ధన్ రెడ్డి ,సతీష్ రాజు, నవీన్, కొప్పరపు అరవింద్, గోపి మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## రికార్డ్ స్థాయి ఫలితాలు సాధించిన పద్మావతి పాఠశాల

### 27 మందికి 18 మంది500 పైగా మార్కులు సాధించిన విద్యాసంస్థ




**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అత్యాధునిక సదుపాయాలు పక్కా బిల్డింగ్ అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు 30 సంవత్సరాలు అనుభవం కలిగిన ప్రధానోపాధ్యాయులు అత్యంత ఉన్నత చదువులు చదువుకొని లక్షలు జీతాలు వదులుకొని సొంత మండలానికి అత్యుత్తమమైన విద్యాబోధన అందించాలని లక్ష్యంతో ఏర్పాటు కాబడిన విద్యా సంస్థ మండల స్థాయిలో రికార్డు స్థాయి ఫలితాలు సాధించింది అనడంలో సందేహమే లేదు పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించడమే కాకుండా పదవ తరగతి పరీక్షలు రాసిన 27 మంది విద్యార్థులలో 18 మందికి 500కు పైగా మార్కులు సాధించి మండలంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించింది అని చెప్పడంలో సందేహమే లేదు ప్రతి విద్యార్థి పైన ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ ఉంటుంది కాబట్టి ఇక్కడ ఫెయిల్ అనేది కనపడదు ఒక్కొక్క ఉపాధ్యాయుడికి కొంతమంది విద్యార్థులని అడాప్ట్ చేస్తూ కచ్చితంగా వారి యొక్క ప్రోగ్రెస్ ని ప్రత్యేకంగా పరివేక్షిస్తూ ఏ సబ్జెక్టులైతే వీక్‌గా ఉన్నారు ఆ సబ్జెక్టు ఉపాధ్యాయుల దగ్గర ప్రత్యేకంగా తరిఫీదినిస్తూ పాఠశాల పనితీరు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అక్కడ చదివే విద్యార్థులకు కేవలం మార్కులే కొలమానం కాదు అన్ని రకాల నైతిక విలువలతో పాటు పెద్దలపట్ల గౌరవం దేశం పట్ల భక్తి ఆచారాలు సాంప్రదాయాల పట్ల విలువలు అక్కడ నేర్పిస్తారు జాతీయ నాయకులు జన్మదినలు గాని వర్ధింతులను గాని ఘనంగా జరిపిస్తారు పాఠశాల ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఏ మాత్రం మిగతా పాఠశాలలకు తీసుపో ని విధంగా విద్యను అందిస్తుందని సగర్వంగా మండల ప్రజలు తెలియజేస్తున్నారు 27 మంది విద్యా ర్థులకు గాను 18 మందికి 500 పై మార్కులు సాధిం చడంలో ఉపాధ్యాయులు పాత్ర అనితర సాధ్యమని ప్రధానోపాధ్యా యులు ప్రత్యేక పర్యవేక్షణ ఫలితమే ఇంతటి ఘన విజయానికి కారణమైందని పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య తెలియజేశారు పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పాఠశాలలో చదువుతున్నప్పుడు ముఖ్యమని వారిని అన్ని రంగా లలో అద్భుతమైన ఉన్నతమైన దిశగా మ లచడమే తమ లక్ష్యమని తమ పాఠశాలలో బయటికి వెళ్లే విద్యార్థులకు అన్ని రకాలైన విలు వలతో కూడిన విద్యార్థులుగా తయారుచేసి పంపుతామని అన్నారు

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కోడూరులో సిఐటియు ఆధ్వర్యంలో మృతులకు అశ్రునివాళి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లో పహల్లాకు సమీ పంలో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిలో దాదాపు 28 మంది పైగా మృతి చెందిన వారికి అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో గురువారం సాయంత్రం టోల్గేట్ గాంధీ విగ్రహం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, కొవ్వొత్తులతో, అశ్రునివాళి అర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాశ్మీర్లో స్వయంప్రతిపతి 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత శాంతిభద్రతలు గొప్పగా ఉన్నాయని, ఉగ్రవాదం నరికట్టామని, గొప్పల చెప్పుకున్న కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, 28మంది, అమాయక టూరిస్టులు చనిపోవడం బాధాకరమని, కేంద్రంలోని ప్రభుత్వం హోమ్ మినిస్టర్ అమిత్ షా బాధ్యత వహించాలని చెప్పారు. పాకిస్తాన్ నుంచి, ఉగ్రవాదులు కాశ్మీర్ లోకి ఆయుధాలు వస్తూ ఉంటే, ఎందుకు అరికట్టలేకపో యారన్నారు. సీసీ కెమెరాలు ఏమైనా అన్నారు. దేశాన్ని రక్షించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు లెక్కన సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్. ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సహాయ కార్యదర్శి, కనపర్తి కిరణ్ కుమార్. కోశాధికారి, కత్రతోటి హరి నారాయణ, సిఐటియు ఓబులవారిపల్లి మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, బికేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, పందు గోలమని ,విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు, సి వేణు, అంకయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బందారు రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు,సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల్ నాయకులు, బొజ్జ శివయ్య, చలపతి, గిరిజన సంఘ నాయకులు, గోపి,నవీన్, రాజేష్, వెంకటస్వామి, కేశవులు. తదితరులు పాల్గొన్నారు.